Digital, tmedia.net.in

# టీ-మీడియా

మెయిన్ ఎడిషన్ | సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 266
పేజీలు : 3
శనివారం 25.04.2026

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి పట్ల సీఎం రేవంత్ దిగ్భ్రాంతి



**టీ మీడియా,ఏప్రిల్24, హైదరాబాద్ బ్యూరో**

ఆర్టీసీ డ్రైవర్ కోల శంకర్ గౌడ్ బలవన్మరణం పట్ల ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శంకర్ గౌడ్ కుటుంబానికి అండగా ఉంటామని, ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. శంకర్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ధైర్యం, మనోబలం కలగాలని ప్రార్థించారు. క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయం ఆ కుటుంబాన్ని దుఃఖ సాగరంలో ముంచిందని తీవ్ర విచారం వ్యక్తం చేశారు.ఆర్టీసీ కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరుపుతుందని, వారి సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నాలు చేస్తుందని రేవంత్ రెడ్డి తెలిపారు. ఆర్టీసీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలంటూ మూడ్రోజులుగా సమ్మె చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రెండు రోజులుగా సమ్మెలో పాల్గొని ప్రభుత్వ వైఖరిపై నిరసన వ్యక్తం చేస్తూ వరంగల్ జిల్లా నర్సంపేటలో శంకర్ గౌడ్ నిన్న పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. దీంతో ఆయన సమీప ఆస్పత్రికి తరలించారు.



## ఆర్టీసీ ఉద్యోగ సంఘాలతో... ఐఏఎస్

- **కమిటీ సమావేశం**

**టీ మీడియా,ఏప్రిల్24, హైదరాబాద్ బ్యూరో :**

తెలంగాణలో ఆర్టీసీ కార్మికుల సమ్మె నేపథ్యంలో పలు ఉద్రిక్త పరిస్థితులు తలెత్తిన సందర్భంలో జేఏసీ నాయకులను ప్రభుత్వం చర్చలకు పిలిచింది. దీంతో ఆర్టీసీ జేఏసీ నాయకులు హైదరాబాద్?లోని సెక్రటేరియట్?కు వెళ్లారు. సచివాలయంలో ఆర్టీసీ ఉద్యోగ సంఘాలతో సీనియర్ ఐఏఎస్ కమిటీ సభ్యులు భేటీ కావడంతో చర్చలు కొనసాగుతున్నాయి. ఈ భేటీలో కమిటీ ఛైర్మన్ వికాస్‌రాజ్ సభ్యులు దానకిశోర్, సందీప్ సుల్తానియా, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి పాల్గొన్నారు. మొదటగా ఉద్యోగ సంఘాలు చనిపోయిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్‌గౌడ్ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరాయి. వారి కుటుంబానికి ఆర్టీసీ తరఫున పరిహారం ఇవ్వాలని జేఏసీ నేతలు విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ పరిహారంతో పాటు ప్రభుత్వ ఆర్థిక సాయం అందించాలని చెప్పడంతో ప్రభుత్వంతో చర్చించి ప్రకటిస్తామని ఐఏఎస్ కమిటీ పేర్కొంది.శంకర్ గౌడ్ మృతి, ప్రభుత్వం చర్చలకు పిలుపు నేపథ్యంలో అంతకుముందు ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ఆర్టీసీ జేఏసీ నాయకులు అత్యవసరంగా సమావేశం నిర్వహించారు. ఈ భేటీ అనంతరం ప్రభుత్వంతో తమ సమస్యల పరిష్కారంపై చర్చించడానికి సచివాలయానికి వెళ్లారు.

### కమిటీ సమావేశం అనంతరం భట్టితో భేటీ

ఆర్టీసీ ఉద్యోగ సంఘాలతో సీనియర్? ఐఏఎస్? కమిటీ సమావేశం అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నంతో ఆర్టీసీ ఉద్యోగ సంఘాలు తమ సమస్యల పరిష్కారాల కోసం చర్చించనున్నారు. ఆర్టీసీ కార్మికులతో చర్చలు జరిపేందుకు ప్రభుత్వం భట్టి విక్రమార్క, ఉత్తమ్, శ్రీధర్‌బాబు, పొన్నం, జూపల్లితో సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. అంతకుముందు ఆర్టీసీ జేఏసీ ఛైర్మన్ ఈదురు వెంకన్న మాట్లాడుతూ ప్రభుత్వంతో చర్చలకు సచివాలయానికి వెళుతున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, ప్రభుత్వ వాగ్దానాలు నెరవేర్చాలని కోరుతున్నామన్నారు.

### సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో ఉన్నాం

మరోవైపు ఆర్టీసీ కార్మికులు అధైర్యపడవద్దని, కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్చలు జరుపుతోందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్? ఓ ప్రకటన విడుదల చేశారు. కార్మికులు ప్రజాస్వామ్య పద్ధతి లో నిరసనలు తెలుపుకోవాలని, ఆవేశంలో ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. రాజకీయ పార్టీలు నిరసనలకు మద్దతు ఇవ్వడం వల్ల అభ్యంతరం లేదని, అయితే కార్మికులను రెచ్చగొట్టే వ్యాఖ్యలు సరికాదని హితవు పలికారు. రాజకీయ పార్టీల రెచ్చగొట్టే వ్యాఖ్యల వల్లే శంకర్ గౌడ్ లాంటి ఘటనలు జరుగుతున్నాయన్న పొన్నం, నేతలు సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేశారు.

# మంత్రులతో ఆర్టీసీ జేఏసీ నేతల భేటీ

## శంకర్‌గౌడ్ కుటుంబానికి రూ.10 లక్షల సాయం, ఉద్యోగం

- **సమస్యల పరిష్కారం దిశగా కీలక ముందడుగు**

**టీ మీడియా,ఏప్రిల్24, హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణలో కార్మికుల డిమాండ్ల పరిష్కారంలో భాగంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన సచివాలయంలో ఆర్టీసీ జేఏసీ నేతలతో మంత్రుల బృందం భేటీ అయింది. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్?బాబు, వివేక్, అడ్లూరి లక్ష్మణ్?లు పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రత్యేక సీఎస్? వికాస్?రాజ్?లు హాజరయ్యారు. డ్రైవర్? శంకర్? గౌడ్? మృతిపై మంత్రులు ఆర్టీసీ జేఏసీ నేతలు సంతాపం ప్రకటించారు. అనంతరం జేఏసీ నేతల డిమాండ్లపై ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం దిశగా కీలక ముందడుగు పడినట్లు సంకేతాలు కనిపిస్తున్నాయి. మంత్రుల బృందం , ఆర్టీసీ జేఏసీ నేతల మధ్య జరిగిన తాజా చర్చల్లో పురోగతి సాధించినట్లు సమాచారం. ఈ భేటీలో ఉద్యోగులకు సంబంధించి పలు ముఖ్యమైన అంశాలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది.ఇప్పటికే 29 డిమాండ్లకు సమ్మతించింది సర్కార్.. అయితే.. ఈ చర్చల్లో ప్రధానంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే అంశంపై కీలక చర్చ జరిగింది. ఈ ప్రతిపాదనకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం.,.

### శంకర్ గౌడ్ కుటుంబానికి రూ.10లక్షల సాయం, ఉద్యోగం

సమ్మె నేపథ్యంలో ఆత్మహత్యకు పాల్పడిన డ్రైవర్? శంకర్? గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకుంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శంకర్ గౌడ్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, రూ.10 లక్షల ఆర్థిక సాయంతో పాటు ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని ప్రకటించారు. శంకర్ గౌడ్ అంత్యక్రియలు పూర్తయ్యేవిధంగా ఆర్టీసీ జేఏసీ నేతలు చొరవ తీసుకోవాలని పొన్నం ప్రభాకర్ కోరారు. ఆపత్కాలంలో రాజకీయాలు చేయవద్దని విపక్షాలకు ఆయన సూచించారు.అంతకుముందు ఆర్టీసీ జేఏసీ నేతలు సీనియర్? ఐఏఎస్? అధికారుల కమిటీతో భేటీ అయ్యి తమ డిమాండ్లను తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగ సంఘాలతో సీనియర్? ఐఏఎస్? కమిటీ సుదీర్ఘంగా సమావేశమైంది. మధ్యాహ్నం లంచ్ బ్రేక్ తరువాత మరోసారి భేటీ అయ్యారు. ఆ తరువాతే వారు డిప్యూటీ సీఎం భట్టి, మంత్రుల బృందాన్ని కలిశారు.

### 32 డిమాండ్లు ప్రభుత్వం ముందు ఉంచిన నేతలు

రాష్ట్ర సచివాలయంలో మంత్రులు, ఆర్టీసీ జేఏసీ నేతల మధ్య చర్చలు కొనసాగుతున్నాయి. ఆర్టీసీ జేఏసీ నేతలు మొత్తం 32 డిమాండ్లను మంత్రుల ముందు ఉంచారు. 29 డిమాండ్లపై మంత్రుల బృందం సానుకూలంగా స్పందించింది. ఇప్పటికే 29 డిమాండ్లపై సానుకూలంగా ఉన్నామని పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. మూడు కీలక డిమాండ్లపై మంత్రులు, జేఏసీ నేతలు చర్చిస్తున్నారు. ప్రభుత్వంలో విలీనం, కార్మిక సంఘాల గుర్తింపు, పీఆర్?సీపై చర్చలు కొనసాగుతున్నాయి.

### డ్రైవర్ శంకర్ మృతి బాధాకరం

ఆర్టీసీ డ్రైవర్ శంకర్?గౌడ్? మృతి చాలా బాధాకరమని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఇలాంటి విషాదకర సంఘటనలు పునరావృతం కాకుండా కార్మికులకు పిలుపునిద్దామని తెలిపారు. కూర్చుని మాట్లాడుకుంటే ఖచ్చితంగా పరిష్కారం లభిస్తుందన్నారు. రాష్ట్ర సచివాలయంలో ఆర్టీసీ జేఏసీ నేతలతో జరిగిన చర్చల సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆర్టీసీ అనేది మన రాష్ట్రంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అన్నారు.మన సంస్థను మనం బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్టీసీ చిన్నాభిన్నమైందన్న భట్టి విక్రమార్క అప్పటి పాలకులు ఎంత కఠినంగా ప్రవర్తించారో మీరందరూ చూశారని వివరించారు. గత పాలకుల మాదిరిగా తాము వ్యవహరించబోమని స్పష్టం చేశారు. ఆర్టీసీకి సంబంధించిన పాలనాపరమైన, విధానపరమైన నిర్ణయాలపై కచ్చితంగా చర్చిద్దామన్నారు. కార్మికుల సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించుకుందామన్నారు.

### సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో ఉన్నాం

మరోవైపు ఆర్టీసీ కార్మికులు అధైర్యపడవద్దని, కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్చలు జరుపుతోందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్? ఓ ప్రకటన విడుదల చేశారు. కార్మికులు ప్రజాస్వామ్య పద్ధతి లో నిరసనలు తెలుపుకోవాలని, ఆవేశంలో ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. రాజకీయ పార్టీలు నిరసనలకు మద్దతు ఇవ్వడం వల్ల అభ్యంతరం లేదని, అయితే కార్మికులను రెచ్చగొట్టే వ్యాఖ్యలు సరికాదని హితవు పలికారు. రాజకీయ పార్టీల రెచ్చగొట్టే వ్యాఖ్యల వల్లే శంకర్? గౌడ్? లాంటి ఘటనలు జరుగుతున్నాయన్న పొన్నం, నేతలు సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేశారు.

### శంకర్‌గౌడ్ కుటుంబానికి ఆర్థిక సాయం

శంకర్‌గౌడ్ కుటుంబానికి ఆర్థిక సాయం చేసేందుకు ఆర్టీసీ జేఏసీ నేతలు నిర్ణయించారు. కార్మికుల వేతనం నుంచి రూ.300 లేదా రూ.200 ఇవ్వాలని భావిస్తున్నారు. ప్రతీ ఉద్యోగి రూ.300 లు ఇస్తే రూ.1.30 కోట్లు, రూ.200 లు ఇస్తే రూ.75 లక్షలు శంకర్‌గౌడ్ కుటుంబానికి ఇవ్వనున్నారు. సమస్యల పరిష్కారం దిశగా కీలక ముందడుగు తెలంగాణలో ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం దిశగా కీలక ముందడుగు పడినట్లు సంకేతాలు కనిపిస్తున్నాయి. మంత్రుల బృందం , ఆర్టీసీ జేఏసీ నేతల మధ్య జరిగిన తాజా చర్చల్లో పురోగతి సాధించినట్లు సమాచారం. ఈ భేటీలో ఉద్యోగులకు సంబంధించి పలు ముఖ్యమైన అంశాలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది.ఇప్పటికే 29 డిమాండ్లకు సమ్మతించింది సర్కార్.. అయితే.. ఈ చర్చల్లో ప్రధానంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే అంశంపై కీలక చర్చ జరిగింది. ఈ ప్రతిపాదనకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ఒకవేళ ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం జరిగితే, గుర్తింపు ఎన్నికలు పీఆర్‌సీ వంటి అంశాలు స్వయంగా పరిష్కారమయ్యే అవకాశం ఉందని భావిస్తున్నారు. దీంతో





ఉద్యోగులలో కొంత ఆశావాదం వ్యక్తమవుతోంది.ఇక ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలు విషయంలో కూడా ప్రభుత్వం స్పష్టత ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ ప్రక్రియను ప్రభుత్వం స్వయంగా చేపడుతుందని, ప్రైవేట్ డ్రైవర్ల నియామకం నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులను ఇతర ప్రాంతాలకు బదిలీ చేయకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం. ఇది నగరంలో పనిచేస్తున్న సిబ్బందికి కొంత ఉపశమనం కలిగించే అంశంగా మారింది.అదేవిధంగా, కారుణ్య నియామకాలపై కూడా కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు కాంట్రాక్ట్ పద్ధతిలో కొనసాగుతున్న ఈ నియామకాలను పర్మినెంట్ పద్ధతిలోకి మార్చి, వారికి స్థిరమైన వేతనాలు చెల్లించేలా ప్రభుత్వం ఆమోదం తెలిపినట్లు సమాచారం. దీంతో బాధిత కుటుంబాలకు దీర్ఘకాలిక

మిగతా 3లో..


# ఉద్రిక్తతల మధ్య శంకర్‌గౌడ్ అంత్యక్రియలు



3లో..

## ఆమ్‌ఆద్మీ పార్టీకి భారీ షాక్..

- బీజేపీలో చేరనున్న రాఘవ్ చద్దా
- ఆప్ రాజ్యసభ డిప్యూటీ లీడర్



**టి మీడియా ఏప్రిల్24, ఢిల్లీ బ్యూరో :**

ఆమ్‌ఆద్మీ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఆ పార్టీ రాజ్యసభ సభ్యుల్లో ముగ్గురు పార్టీకి గుడ్‌బై చెప్పబోతున్నారు. అంతేకాదు.. బీజేపీలో చేరబోతున్నారు. వీరిలో ప్రస్తుతం రాజ్యసభ ఆప్ డిప్యూటీ లీడర్ అశోక్ కుమార్ మిట్టల్ కూడా ఉన్నారు. ఇటీవలే రాఘవ్ చద్దాను రాజ్యసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పదవి నుంచి తొలగించిన ఆప్.. ఆయన స్థానంలో అశోక్ మిట్టల్‌ను నియమించింది. కానీ, ఇప్పుడు ఆయన కూడా పార్టీని వీడి బీజేపీలో చేరబోతున్నారు. ఈ విషయాన్ని ఆప్ రాజ్యసభ సభ్యుడు, ఆ పార్టీ బహిష్కృత నేత రాఘవ్ చద్దా వెల్లడించారు.శుక్రవారం రాఘవ్ చద్దా, అశోక్ కుమార్ మిట్టల్, సందీప్ పాఠక్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా తాము ఆమ్ ఆద్మీ పార్టీకి రాజీనామా చేసి, బీజేపీలో చేరబోతున్నట్లు వెల్లడించారు. రాజ్యసభలో మూడింట రెండొంతుల ఆప్ సభ్యులు కలిసి బీజేపీలో చేరబోతున్నట్లు ప్రకటించారు. అంటే రాజ్యాంగం ప్రకారం ఈ ముగ్గురూ కలిసి ఆమ్ ఆద్మీ పార్టీని బీజేపీలో విలీనం చేస్తారు. ఇలా ఒక సభలో ఒక పార్టీకి చెందిన మూడింట రెండు వంతుల మంది సభ్యులు.. అధికార లేదా వేరే ఏ పార్టీలోనైనా చేరవచ్చు. ఇలా చేరితే, పార్టీ ఫిరాయింపుల చట్టం వర్తించదు. దీంతో ఈ ముగ్గురి రాజ్యసభ సభ్యత్వానికి ధోకా లేకపోవచ్చు. ఇక, రాఘవ్ చద్దా, అశోక్, సందీప్.. ముగ్గురూ 2022 నుంచి ఆప్ తరఫున రాజ్యసభలో సభ్యులుగా కొనసాగుతున్నారు. తాజా మీడియా సమావేశంలో రాఘవ్ చద్దా మాట్లాడుతూ "ఆమ్ ఆద్మీ పార్టీ కోసం 15 ఏళ్లపాటు చెమట, రక్తం చిందించాను. ఇప్పుడు ఆ పార్టీ తన సిద్ధాంతాలు, విలువలు, నైతిక అంశాల నుంచి పూర్తిగా పక్కకు తప్పుకొంది.ఆమ్ ఆద్మీ పార్టీ తన స్వార్థ ప్రయోజనాల కోసం తప్ప దేశం కోసం, జాతి ప్రయోజనాల కోసం పని చేయడం లేదు. ఇది చాలా మంది ఎప్పటినుంచో చెబుతున్నారు. ఇప్పుడు నేను కూడా అదే అనుకుంటున్నా. నేను సరైన పార్టీలో లేనని భావిస్తున్నా. సరైన వ్యక్తిని.. తప్పుడు పార్టీలో ఉన్నా. అందుకే ఈ రోజే ఆమ్ ఆద్మీ పార్టీకి దూరంగా ఉంటున్నా. ప్రజల కోసం వెళ్తున్నా" అంటూ ప్రకటించారు. తమతోపాటు స్వాతి మాలివాల్, హర్భజన్ సింగ్, రాజిందర్ గుప్తా, విక్రమ్‌జిత్ సింగ్ సహ్నే కూడా త్వరలో ఆప్‌ను వీడి బీజేపీలో చేరుతారు అంటూ రాఘవ్ వెల్లడించారు. అలాగే, తాను మోదీ, అమిత్ షా నాయకత్వంలో పని చేయబోతున్నట్లు వెల్లడించారు. తాజా సమాచారం ప్రకారం.. రాఘవ్ చద్దాకు కేంద్ర కేబినెట్‌లో మంత్రిగా చోటు దక్కే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

## డిపోలకే పరిమితమైన ప్రగతి చక్రాలు

- **అద్దె బస్సులతో ప్రయాణికుల అవస్థలు**



**టీ మీడియా,ఏప్రిల్24, హైదరాబాద్ బ్యూరో :**

ఆర్టీసీ సమ్మె ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుంది. పరిమిత సంఖ్యలో మాత్రమే బస్సులు నడుస్తుండటంతో వాహన రాకపోకలు పూర్తి సామర్థ్యంతో సాగడం లేదు. ఆర్టీసీ బస్సులు రెండో రోజు కూడా డిపోలకే పరిమితమయ్యాయి. కొన్ని రూట్లలో అద్దె బస్సులు మాత్రం రోడ్డెక్కాయి. రోజూవారీ వేతన ప్రాతిపదికన తాత్కాలికంగా డ్రైవర్లు, కండక్టర్లను నియమించి, బస్సులను నడిపిస్తున్నారు.

### డిపో ఎదుట బైఠాయించి నిరసర

ఆర్టీసీ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు గురువారం డిపోల ఎదుట బైఠాయింపు నిరసన చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆదిలాబాద్? జిల్లాలో తీవ్రమైన ఎండను సైతం లెక్కచేయకుండా ఆర్టీసీ బస్ స్టాండ్ నుంచి కుమురం భీం జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. మొదటి రోజుతో పోలిస్తే రెండో రోజు గణనీయంగా ఎక్కువ సంఖ్యలో బస్సులు నడిచాయి. ఆసిఫాబాద్, నిర్మల్, ఉట్నూర్, పాండర్‌కవాడ, బోథ్, బేల వంటి వివిధ గమ్యస్థానాలకు పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులు నడిపించారు. అయితే సుదూర ప్రాంతాలకు ప్రయాణించడానికి మాత్రం ప్రయాణికులు ప్రైవేటు వాహనాలపైనే ఆధారపడ్డారు.

### తాత్కాలిక సిబ్బందితో

రాష్ట్రంలో ఈ రోజు నుంచి పాఠశాలలకు సెలవులు ఇవ్వడంతో వసతిగృహాల్లో చదువుకున్న విద్యార్థులు తమ స్వస్థలాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడ్డారు. ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా బస్సుల కొరత ఏర్పడింది. దీంతో ప్రయాణికులు బస్ స్టాండ్‌ల వద్ద గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చింది. భారీ వాహనాల లైసెన్సులు, పెద్ద వాహనాలను నడపడంలో ముందస్తు అనుభవం ఉన్న వారికి ప్రైవేట్ డ్రైవర్ల డ్రైవింగ్ నైపుణ్యాలను రోడ్డు రవాణా శాఖ అధికారులు నేరుగా డిపో ప్రాంగణంలోనే పరిశీలించి అనంతరం వారికి బస్సులు నడపడానికి అనుమతించారు.ఇదిలా ఉండగా పదో తరగతి ఉత్తీర్ణులైన వారికి కండక్టర్లుగా పనిచేసే అవకాశాలు కల్పించడంతో వందలాది మంది అభ్యర్థులు డిపోలకు తరలివచ్చారు. వారిలో కొందరిని అక్కడికక్కడే ఎంపిక చేసి టిమ్? యంత్రాలను నడపడంపై వెంటనే శిక్షణ ఇచ్చారు. ఆర్టీసీ బస్సులను నడపడంలో చెప్పుకోదగ్గ అనుభవం లేని డ్రైవర్లకు స్టీరింగ్ వీల్స్ అప్పగించారని ఆందోళనతోనే ప్రయాణికులు బస్సులు ఎక్కారు.

### హైదరాబాద్‌లో కేవలం 850 బస్సులు

హైదరాబాద్ ? నగరంలో సాధారణ రోజుల్లో రెండు

మిగతా 3లో..

**హైదరాబాద్ రియల్ ఎస్టేట్‌లో మద్యం డబ్బు**

3లో..



# ఐదుగురి ఉసురు తీసిన ఆన్‌లైన్ రమ్మీ

- వీడిన మర్డర్ మిస్టరీ

**టీ మీడియా,ఏప్రిల్24, అమరావతి :**
తిరుపతి జిల్లాలో తల్లి, భార్యను చంపేసి, నిందితుడు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న ఘటనలో మిస్టరీ దాదాపుగా వీడింది. ఆన్‌లైన్ రమ్మీకి బానిసైన నిందితుడు అప్పుల ఊబిలో కూరుకుపోవడమే ఈ దుశ్చర్యకు కారణమని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. తిరుపతి జిల్లా నారాయణవనం మండలం వెంకట కృష్ణపాలెం పంచాయతీకి చెందిన మోహన్ బుధవారం తల్లి చంద్రకళ(65), భార్య హరిత(33)ను ఇంట్లో హతమార్చాడు. ఆ తర్వాత రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. తండ్రిని కాపాడే క్రమంలో రైలు ఢీకొని, అతడితో ఉన్న ఇద్దరు పిల్లలు కౌశిక్(14), హరిణి(12) కూడా అక్కడే మృతి చెందారు. ఆన్‌లైన్ రమ్మీ ఆడి అప్పుల్లో కూరుకుపోయిన మోహన్ ఇప్పటికే రెండు ప్లాట్లు, భార్య నగలను తాకట్టు పెట్టాడు. తర్వాత 20 లక్షల రూపాయల విలువైన రెండు చీటీలు తీశాడు. అప్పటికీ అప్పులు తీరకపోవడంతో దంపతుల మధ్య గొడవలు జరిగాయని సమాచారం. ఈ పరిస్థితుల్లో ఈ దుశ్చర్యకు ఒడిగట్టినట్లు పోలీసులు భావిస్తున్నారు. కుటుంబ కలహాలు, మానసిక రుగ్మతల కోణంలోనూ విచారణ చేస్తున్నారు. పుత్తూరు వైద్యవిధాన పరిషత్ ఆసుపత్రిలో ఐదు మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం స్వగ్రామంలో అంత్యక్రియలు పూర్తిచేశారు.



**అసలేం జరిగిందంటే?**
తిరుపతి జిల్లా నారాయణవనం మండలం వెంకటకృష్ణపాలెం పంచాయతీ చాకలి వీధిలో బుధవారం ఘోరం జరిగిన విషయం తెలిసిందే. మోహన్ అనే వ్యక్తి తన భార్య హరిత, తల్లి చంద్రకళను హత్య చేయడం అందరినీ ఉలిక్కిపడేలా చేసింది. మోహనే ఇద్దరికి చున్నీ మెడకు బిగించి హత్యచేశాడని పోలీసులు తెలిపారు. మోహన్ నారాయణవనంలో సిమెంట్ షాప్, హరిత టైలరింగ్ షాప్ నడుపుతున్నారు. హరిత సోదరుడు బాలకృష్ణ కొద్ది రోజులుగా వారితోనే కలిసి ఉంటున్నాడు. బావ మోహన్‌తో కలిసి సిమెంటు దుకాణం చూసుకుంటున్నారు. మధ్యాహ్నం తనకు భోజనం తెస్తానని వెళ్లిన మోహన్ ఎంతసేపటికీ ఇంటి నుంచి రాకపోవడం, ఫోన్ చేస్తే స్విచాఫ్ అని రావడంతో బాలకృష్ణ బావ ఇంటికి వచ్చి చూశాడు. అక్కడ చంద్రకళ, హరిత విగతజీవులుగా కనిపించారు. అయితే మోహన్ ఫోన్ స్విచాఫ్ అయి ఉండడంతో అతని ఆచూకీ కోసం పోలీసులు పుత్తూరు, కార్వేటినగరం, నగరి తదితర ప్రాంతాల్లో సాంకేతిక పరిజ్ఞానంతో గాలించారు.

**నిర్ఘాంతపోయిన కుమారుడు, కుమార్తె**
పుత్తూరులోని ఓ ప్రైవేట్ పాఠశాలలో మోహన్ కుమారుడు 9వ తరగతి, కుమార్తె 7వ తరగతి చదువుతున్నారు. బుధవారం ఉదయం మోహన్ పాఠశాలకు వెళ్లి తన మామ చనిపోయాడని చెప్పి పిల్లలను తీసుకొచ్చినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ద్విచక్రవాహనంపై పిల్లల్ని ఎక్కించుకుని చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో తిరిగిన మోహన్ రాత్రి 7 గంటల 5 నిమిషాల సమయంలో పుత్తూరు మండలంలోని వేపగుంట రైల్వేస్టేషన్ సమీపంలో వాహనాన్ని ఆపి పిల్లలతో కలిసి పట్టాల వద్దకు వెళ్లారు. ఒక్కసారిగా పట్టాలపై తల పెట్టారు.
నిర్ఘాంతపోయిన కుమారుడు, కుమార్తె చనిపోవద్దని తండ్రిని వేడుకున్నారు. స్పందించకపోవడంతో ఇద్దరూ ఆయన్ను పక్కకు లాగే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలోనే 100 కిలోమీటర్ల వేగంతో వచ్చిన ఎగ్మోర్ - కాచిగూడ రైలు వారు ముగ్గురినీ బలితీసుకుంది. ముగ్గురూ రైలు పట్టాలపై చనిపోయారని ఆ రైలు లోకోపైలట్ పుత్తూరు స్టేషన్ మాస్టర్‌కు సమాచారమిచ్చారు.

# డిమాండ్లు పరిష్కరించే వరకు తగ్గేదే లే

## వారం రోజుల కార్యాచరణ ప్రకటించిన ఆర్టీసీ జేఏసీ

**టీ మీడియా,ఏప్రిల్24, హైదరాబాద్ బ్యూరో :**
డిమాండ్లు పరిష్కరించాలంటూ రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మె మూడో రోజుకు చేరుకుంది. గురువారం అన్ని డిపోల్లోనూ బస్సులు బయటకు రాకుండా కార్మికులు అడ్డుకున్నారు. పలుచోట్ల బస్సులకు అడ్డంగా పడుకుని కార్మికులు నిరసన తెలిపారు. ఆర్టీసీ జేఏసీ నేతలు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీ నేతలు సంఘీభావం ప్రకటించారు.

**మూడో రోజుకు చేరుకున్న ఆర్టీసీ సమ్మె**
ప్రధాన డిమాండ్ల సాధనే లక్ష్యంగా చేపట్టిన ఆర్టీసీ కార్మికుల సమ్మె మూడో రోజుకు చేరుకుంది. గురువారం హైదరాబాద్ బర్కత్‌పురా డిపో నుంచి బస్సులను బయటకు తీయకుండా కార్మికులు అడ్డుకున్నారు. వరంగల్ నర్సంపేటకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్? గౌడ్ పెట్రోలు పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటనతో ఖమ్మంలో కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలంటూ ఖమ్మంలో ప్రదర్శన చేశారు. మధిరలో కార్మికులు చేపట్టిన సమ్మె ఉద్రిక్తంగా మారింది.

**డిపోల ఎదుట ఆర్టీసీ కార్మికుల నిరసన**
బస్సులను బయటకు కదలనీయకుండా గేటు వద్దే కార్మికులు బైఠాయించడంతో పోలీసులు వచ్చి వారిని పక్కకు నెట్టి బయటకు పంపించారు. పోలీసుల తీరును నిరసిస్తూ కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్మికుల సమ్మెకు వామపక్షాలు, బీఆర్ఎస్ మద్దతుగా నిలిచాయి. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ఆర్టీసీ డిపో ఎదుట ఆర్టీసీ కార్మికులు వినూత్న నిరసన ప్రదర్శన చేపట్టారు. సమస్యలు పరిష్కరించాలంటూ డిపో నుంచి వెళ్తున్న అద్దె బస్సులను అడ్డుకొని రోడ్డుపై పడుకుని నిరసన చేపట్టారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక బస్ డిపో వద్ద ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మెలో ఎంపీ రఘునందన్‌రావు పాల్గొని సంఘీభావం తెలిపారు.



**డిమాండ్లు పరిష్కరించే వరకు తగ్గేదే లే**
ఆర్టీసీ కార్మికుల డిమాండ్లు నెరవేర్చాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. పోలీసులను ఉపయోగించి సమ్మె నిర్వీర్యం చేయాలని చూస్తే సమాజం ఊరుకోదని బీఆర్ఎస్ నేత దేవీప్రసాద్ హెచ్చరించారు. ఆర్టీసీ కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరపాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కోరారు. ఆర్టీసీ ఐకాస ఛైర్మన్ వెంకన్న బృందం సమ్మెకు మద్దతు ఇవ్వాలని ఈటలతో పాటు బీసీ ఐకాస ఛైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్‌ను రవీంద్రభారతిలో కలిశారు. ఆర్టీసీ కార్మికుల డిమాండ్లు న్యాయమైనవని, వాటిని నెరవేర్చాలని ఈటల కోరారు. తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసీ కార్మికుల పాత్ర మరువలేనిదన్నారు.

**వారం రోజుల కార్యాచరణ**
డిమాండ్లు పరిష్కరించే వరకు వెనక్కి తగ్గేది లేదన్న కార్మికులు వారం రోజుల కార్యాచరణ ప్రకటించారు. ఇవాళ అన్ని డిపోల వద్ద మౌన ప్రదర్శనలు చేయనున్నారు. రేపు డిపోల్లో వంటా వార్పు కార్యక్రమం చేపట్టనున్నారు, 26న అన్ని జిల్లాలు, రీజియన్లలో కార్మికులతో కవాతు చేపట్టాలని నిర్ణయించారు. 27న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలకు వినతి పత్రాలు సమర్పించనున్నారు. 28న అన్ని డిపోల్లో మహిళా ఉద్యోగులతో బతుకమ్మలతో నిరసన తెలపనున్నారు. 29న రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని బస్? డిపోల ఎదుట అర్ధనగ్న ప్రదర్శనలు చేయనున్నారు.

# మరో ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్యాయత్నం

- పురుగులమందు తాగిన రవీందర్

**టీ మీడియా,ఏప్రిల్24, భూపాలపల్లి :**
తమ సమస్యల పరిష్కారానికి మరో ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్యకు యత్నించాడు. భూపాలపల్లి ఆర్టీసీ డిపోనకు చెందిన రవీందర్ అనే డ్రైవర్ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. ఇది గమనించిన తోటి సిబ్బంది అతన్ని వెంటనే వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. కాగా, ఆర్టీసీ సమ్మె మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకు నలుగురు ఆత్మహత్యాయత్నం చేశారు. నిన్న ఒక్కరోజే నర్సంపేట బస్ స్టాండ్‌లో శంకర్‌గౌడ్.. నల్లగొండ డిపో ఎదుట వెంకన్న.. ఖమ్మంలో లింగారెడ్డి.. ఆత్మహత్యకు యత్నించారు. వీరిలో శంకర్ గౌడ్ చికిత్స పొందుతూ మరణించాడు.



# శ్రీశైలం మల్లన్న దేవస్థానం హుండీ కౌంటింగ్

- ఈసారి విదేశీ కరెన్సీ ఎంతంటే?

**టీ మీడియా,ఏప్రిల్24, శ్రీశైలం :**
నంద్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మ వార్ల ఉభయ ఆలయాలు, హుండీ లెక్కింపు నిర్వహించారు. అక్క మహాదేవి అలంకార మండపంలో పకడ్బందీగా ఈ లెక్కింపు నిర్వహించగా శ్రీశైలం మల్లన్న దేవస్థానానికి 4 కోట్ల 83 లక్షల 22 వేల 554 రూపాయల నగదు రాబడిగా లభించిందని దేవస్థానం ఈవో శ్రీనివాసరావు తెలిపారు. ఈ ఆదాయాన్ని గత 33 రోజులలో శ్రీ స్వామి అమ్మవార్లకు భక్తులు నగదును కానుకల రూపంలో సమర్పించినట్లు ఈవో శ్రీనివాసరావు వెల్లడించారు. ఈహుండి లెక్కింపులో నగదుతో పాటు 162 గ్రాముల 200 మిల్లి గ్రాములు బంగారం, అలానే వెండి 4 కేజీల 180 గ్రాములు లభించగా, నగదు బంగారుతో పాటు యూఎస్ఏ డాలర్లు 144, యూఏఐ దిర్హమ్స్ 90,సౌదీ రియాల్స్120, శ్రీలంక రూపీ 9870, మలేషియా రింగిట్స్151, కెనడా డాలర్లు 25,న్యూజిలాండ్ డాలర్లు 30,యూరోలు 30, ఆస్ట్రేలియా డాలర్లు 25, మొదలైన వివిధ దేశాల విదేశీ కరెన్సీ ఈ హుండీ లెక్కింపులో లభించాయి. పటిష్టమైన నిఘా నేత్రాల మధ్య హుండీ లెక్కింపు జరగగా, ఈ హుండీ లెక్కింపులో ఈవో శ్రీనివాసరావు, దేవస్థానం అన్ని విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది, శివ సేవకులు పాల్గొన్నారు.





# ఎమ్మెల్యే ,మాజీ ఎమ్మెల్యే మాటల యుద్ధం

**టీ మీడియా, ఏప్రిల్ 24 ,దేవరకద్ర:**
మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలో మాటల యుద్ధం నడుస్తుందిప్రస్తుత ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఫైర్ అయ్యారు. చింతకుంట మండలంలోని టికెట్ స్కూల్ నిర్మాణం జరుగుతున్న స్థల మార్పు గురించి దేవరకద్ర టిఆర్ఎస్ నాయకులు గ్రామ గ్రామాన తిరుగుతూ ప్రజాభిప్రాయం సేకరిస్తున్నారు. ప్రస్తుతం కడుతున్న ఇంటిగ్రేట్ స్కూల్ దగ్గర్లోనే విధానాలు ఫ్యాక్టరీ ఉందని, ఆ ఫ్యాక్టరీ విషవాయులు స్కూల్ పిల్లల ప్రాణాలు తీయవచ్చునని, ఆరోగ్యాలు దెబ్బతింటాయని, ఈ విషయంపై ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్న టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు బసిరెడ్డి సంతోష్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేసి జైల్లో వేశారు. టిఆర్ఎస్ దేవర దగ్గర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి చేయించాడని, జిల్లా టిఆర్ఎస్ మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్ టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ కుమార్ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డిలు జైలులో బసిరెడ్డి సంతోష్ రెడ్డి నీ మూలాఖత్ లో కలిశారు. అనంతరం సంతోష్ రెడ్డిని బెయిల్ పై విడిపించి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్లో మాజీ ఆల వెంకటేశ్వర్ రెడ్డి ప్రెస్ మీట్ లో మాట్లాడుతూదేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పై నేరుగా సవాల్ విసిరారు.
రాజీనామా చేసి నువ్వు గెలిస్తే..నేను రాజకీయాలు వదిలేస్తా కురుమూర్తి స్వామి సాక్షిగా అంటూ ఓపెన్ ఛాలెంజ్ చేశారు. కూకట్ పల్లి ఆటంబాంబ్ పెల్చుమంటావా అని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి హైదరాబాద్లోని కూకట్పల్లి లోని ఓ వ్యవహారంలో నీ హస్తం ఉందంటూ జలక్ ఇచ్చాడు. ధైర్యం ఉంటే ప్రజల్లోకి రా అంటూ ఛాలెంజ్ చేశాడు.అభివృద్ధి హామీలపై ఓపెన్ డిబేట్‌కు పిలుపు,నియోజకవర్గంలో ఎవరి పనితీరు బెటర్ అంటూ పచ్చదని అడుగుదామన్నాడు.రాజకీయంగా టెన్షన్ పెంచిన వ్యాఖ్యలు. జిల్లా పాలిటిక్స్‌లో హాట్ టాపిక్‌గా మారిన మాజీ ఎమ్మెల్యే ఆల సవాల్ విసిరారు.

# నిర్మల్‌లో మూడో రోజు ఆర్టీసీ సమ్మె

- నోటికి నల్ల వస్త్రం కట్టుకొని నిరసన

**టీ మీడియా,ఏప్రిల్24, నిర్మల్ :**
ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని కోరుతూ కార్మికులు, ఉద్యోగులు చేస్తున్న సమ్మె శుక్రవారం నాటికి ముడో రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా డిపో కార్యాలయం ఎదుట ఉద్యోగులు, సిబ్బంది, కార్మికులు ధర్నా నిర్వహించారు. కార్మికుల పక్షాన పోరాడుతూ ఆత్మహత్య చేసుకున్న శంకర్ గౌడ్ కు నివాళులు అర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆర్టీసీ కార్మికులు గత మూడు రోజులుగా తమ సమస్యల పరిష్కరించాలని నిరసన చేస్తున్న ప్రభుత్వానికి కనికరం లేకుండా పోయిందని తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలన్నారు. లేదంటే సమ్మెను మరింత ఉధ్రుతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం నిర్మల్ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులు, సిబ్బంది ఆయా యూనియన్ల నాయకులు ఉన్నారు.





# జాతీయస్థాయి ఆటలకు విద్యార్థుల ఎంపిక

**టీ మీడియా, ఏప్రిల్ 24, వనపర్తి బ్యూరో :**
వనపర్తి డిఫెన్స్ అకాడమీ నుండి జాతీయస్థాయి ఆటలకు విద్యార్థుల ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా యడిఫెన్స్ అకాడమీ యాజమాన్యం మాట్లాడుతూ వనపర్తి డిఫెన్స్ అకాడమీ నుంచి ఆరుగురు వివిధ క్రీడలలో రాణించి జాతీయస్థాయి ఆటలకు పంజాబ్, అమృత్సర్ వెళ్తున్నందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. వారిలో ఏ. బన్నీ (వాలీబాల్), దేవిశ్రీ ప్రసాద్ (బాస్కెట్ బాల్), శివరాములు (షార్ట్ పుట్), బండ శ్రీహరి, బర్ల బర్ల గోపాల్ (కబడ్డీ), కేదార్నాథ్ జాతీయస్థాయి ఆటలకు బయలుదేరిన విద్యార్థులను సన్మానించి అభినందనలు తెలియజేయడం జరిగింది.

# రాత్రి పూట పేకాట ఆడేందుకు వెళ్లి మిస్సింగ్

- మిస్టరీగా మారిన ఘటన

**టీ మీడియా, ఏప్రిల్ 24 , మంచిర్యాల :**
జిల్లా దండెపల్లి మండలం నాగ సముద్రం గ్రామానికి చెందిన గూడ మల్లేష్ ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈనెల 15 న ఏడుగురు పేకాట రాయుళ్లతో కలిసి జన్నారం మండలం తిమ్మాపూర్ గోదావరి నది ఒడ్డున గందం నారాయణ అనే నిర్వాహకుడు నిర్వహిస్తున్న పేకాట స్థావరానికి పేకాట ఆడేందుకు వెళ్లాడు. అర్ధరాత్రి సమయంలో లాంతర్ వెలుగులను చూసి పోలీసులు దాడులకు దిగారని భావించి పేకాట స్థావరం నుండి అంతా పరారయ్యారు. వచ్చినవాళ్లు చేపలు పట్టే జాలరులను తెలుసుకుని మిగిలిన వారంతా తిరిగి పేకాట స్థావరానికి రాగా ఒక్క మల్లేష్ మాత్రం తిరిగిరాలేదు. తెల్లవారు దాక మద్యం సేవిస్తూ పేకాట ఆడిన మిగిలిన టీం సభ్యులు మల్లేష్ మిస్సింగ్ విషయాన్ని దాచిపెట్టి అక్కడి నుంచి జారుకున్నారు. అర్ధరాత్రి అయినా మల్లేష్ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ అవడంతో అనుమానం వచ్చిన మల్లేష్ భార్య సుజాత ఈనెల 17 తన భర్త కనిపించడం లేదని దండెపల్లి పోలీసులకు ఫిర్యాదు ఇచ్చారు. రంగంలోకి దిగిన పోలీసులు మల్లేష్ కోసం గాలింపు చేపట్టారు. మల్లేష్ తో కలిసి పేకాట ఆడేందుకు వెళ్లిన పేకాట రాయుళ్లను గుర్తించి అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. తిమ్మాపూర్ శివారులోని గోదావరి ఒడ్డున పేకాట ఆడినట్టు గుర్తించి.. సమీప ప్రాంతంలో మల్లేష్ ఆచూకీ కోసం గాలించారు. ఓ చోట మల్లేష్ చెప్పులను గుర్తించిన పోలీసులు.. రాత్రి చీకట్లో అదుపు తప్పి గోదావరిలో పడిపోయి ఉంటాడని భావించి.. గోదావరి మడుగులో వెతికించారు అయినా ఆచూకీ లభించలేదు. సీన్ కట్ చేస్తే వారం రోజులైనా మల్లేష్ జాడ కానరాలేదు. గోదావరి సమీపంలో అనువనుణు గాలింపు చేపట్టినా మల్లేష్ ఆచూకీ దొరకలేదు. దీంతో ఈ కేసు పోలీసులకు సవాల్ గా మారింది. అసలు మల్లేష్ ఏం అయిపోయినట్టు.. అసలుఆ రాత్రి ఏం జరిగింది అనే కోణంలో పోలీసులు లోతుగా దర్యాప్తు చేపట్టారు. వారం రోజులుగా పోలీసుల అదుపులో ఉన్న ఆరుగురు పేకాట రాయుళ్లను విచారించినా ఎలాంటి సమాచారం రాబట్ట లేకపోయారు పోలీసులు. ఈనెల 14 న అర్ధరాత్రి రాత్రి తిమ్మాపూర్ గ్రామ శివారు గోదావరి ఒడ్డున పేకాట ఆడేందుకు వెళ్లాడు మల్లేష్. అర్ధరాత్రి సమయంలో పేకాట స్థావరం వైపు టార్చ్ లైట్ వెలుగులు పడటం చూసి పోలీసులు ఏమో అనుకుని పేకాట స్థావరం నుండి అంతా పరారయ్యారు. అంతే మల్లేష్ మళ్లీ పేకాట స్థావరానికి తిరిగి రాలేదు. పేకాట స్థావరానికి కొద్ది దూరంలో అతని చెప్పులు విడిచినవి విడిచినట్లుగానే ఉన్నాయి. ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ అవడంతో.. అనేక అనుమానాలు తెర మీదకు వస్తున్నాయి. పోలీసులకు దొరికితే పరువు పోతుంది.. కేసు నమోదు అవుతుందనుకుని భయంతో ఎక్కడి కైనా పారిపోయాడా లేదా జరగరాని ఘోరం ఏదైనా జరిగిందా అన్నది తెలడం లేదు. ఈ కేసును ఛాలెంజ్ గా తీసుకున్న లక్షెట్టిపేట సీఐ రమణమూర్తి , జన్నారం ఎస్సై ఉదయ్ కిరణ్ విచారణను వేగవంతం చేశారు. పదిమంది గజ ఈతగాళ్లు , 30 మంది సిబ్బంది , మూడు డ్రోన్ లతో గోదావరి అనువనువు గాలిస్తున్నారు. అయినా ఆచూకీ లభ్యం కాకపోవడంతో మంచిర్యాల ఏసీపీ ప్రకాష్ నేతృత్వంలో మరింత లోతుగా దర్యాప్తు చేపట్టారు. 14 మందికి పైగా అనుమానితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. ఈ ఘటన జరిగి వారం దాటినా చిన్న క్లూ కూడా దొరకకపోవడంతో అసలేం జరిగి ఉంటుందన్న ఆందోళన అటు పోలీసుల్లో ఇటు కుటుంబ సభ్యుల్లో స్థానిక గ్రామస్తుల్లో మొదలైంది. మల్లేష్ కు భార్య సుజాత ఇద్దరు కూతుర్లున్నారు. పెద్ద కూతురు గూడ ఆశా సైనీ బాసరలోని ట్రిపుల్ ఐటీలో బీటెక్ రెండవ సంవత్సరం చదువుతోంది. చిన్న కూతురు సుస్మిత ములుగు జిల్లా కేంద్రంలో సీఓఈ కళాశాలలో ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చదువుతోంది. పిల్లలిద్దరికి తండ్రి మిస్ అయిన విషయం తెలిస్తే ఆందోళనకు గురవుతారంటూ బోరున విలపిస్తోంది మల్లేష్ భార్య. ఇంతకీ మల్లేష్ ఏమైనట్టు.. అతన్ని ఎవరైనా ఏమైనా చేశారా..? పోలీసుల భయంతో పారిపోయి ప్రమాదానికి గురయ్యాడా.. లేక ఎక్కడికైనా పారిపోయాడా అన్నది అంతుచిక్కడం లేదు.



# రూ.300 టికెట్లు దొరక్కపోయినా శ్రీవారిని దర్శించుకోవచ్చు..

- భక్తులకు టీటీడీ మరో అవకాశం

**టీ మీడియా,ఏప్రిల్24, తిరుమల :**
తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు తరచూ లక్షలాది మంది కొండపైకి వెళ్తుంటారు. కానీ దర్శనం టికెట్లు దొరక్క గంటల కొద్దీ పడిగాపులు కాస్తూ ఉంటారు. ఇక ఆన్‌లైన్‌లో రూ.300 టికెట్లను ముందుగానే బుక్ చేసుకుని శ్రీవారిని దర్శించుకునేందుకు వెళ్తారు. అయితే ఈ టికెట్లను రెండు నెలల ముందుగానే బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. టీటీడీ విడుదల చేయగానే సెకన్లలోనే టికెట్లన్నీ బుక్ అయిపోతాయి. దీంతో చాలామందికి రూ.300 టికెట్లు దొరక్క శ్రీవారిని ఎలా దర్శించుకోవాలని మదనపడుతూ ఉంటారు. అలాంటి వారికి టీటీడీ మరో అవకాశం కల్పిస్తోంది. అదే దివ్యానుగ్రహ హోమం. ఈ హోమంలో పాల్గొన్నవారికి దర్శనం కల్పిస్తోంది.



**ప్రతీ నెలా ఆన్‌లైన్‌లో టికెట్లు** టీటీడీ ఏప్రిల్ 25వ తేదీన దివ్యానుగ్రహ హోమం టికెట్లను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. దీంతో టీటీడీ వెబ్‌సైట్లోకి వెళ్లి ఈ టికెట్లను బుక్ చేసుకోవచ్చు. ఈ టికెట్ల ధర రూ. 1600 ఉంటుంది. ఈ టికెట్‌పై ఇద్దరు హోమంలో పాల్గొనవచ్చు. అలిపిరిలోని సప్తగోప్రదక్షిణశాలలో ఈ హోమం జరగనుంది. హోమం ప్రతిరోజు జరుగుతుంది. హోమం ముగిశాక మధ్యాహ్నం 3 గంటలకు రూ.300 ప్రత్యేక దర్శనానికి భక్తులను అనుమతిస్తారు. ఇద్దరికి ఈ అవకాశం ఉంటుంది. మే నెల కోటా శ్రీనివాస దివ్యానుగ్రహ హోమం టికెట్లను రేపు టీటీడీ విడుదల చేస్తోంది. ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో ఈ టికెట్లను రిలీజ్ చేస్తున్నారు. దీంతో రూ.300 దర్శనం టికెట్లు దొరకనివారు ఈ టికెట్ల ద్వారా శ్రీవారిని దర్శించుకోవచ్చు. భక్తులు ఈ విషయాన్ని గమనించి టికెట్లను బుక్ చేసుకోవాలని టీటీడీ స్పష్టం చేసింది.

**మూడు రోజుల పాటు ఉత్సవాలు** దివ్యానుగ్రహ విశేష హోమం టికెట్లను ప్రతీ నెలా ఆన్ లైన్‌లో జారీ చేస్తారు. వచ్చే నెల కోటా టికెట్లను ముందు నెలలో రిలీజ్ చేస్తారు. చాలామందికి దీని గురించి తెలియక ఈ సదుపాయాన్ని ఉపయోగించలేకపోతున్నారు. దీంతో టీటీడీ అవగాహన కల్పిస్తోంది. అటు ఏప్రిల్ 25 నుంచి శ్రీ పద్మావతి శ్రీనివాసుల పరిణయోత్సవాలను తిరుమలలో నిర్వహించేందుకు టీటీడీ ఏర్పాట్లు చేస్తోంది. మూడు రోజుల పాటు ఈ ఉత్సవాలు జరగనున్నాయి. తొలి రోజు వేడుకల్లో శ్రీ మలయప్పస్వామి గజవాహనంపై విహరించనుండగా.. రెండో రోజు అశ్వవాహనం, మూడో రోజు గరుణవాహనంపై వేంచేపు చేస్తారు. అనంతరం కళ్యాణమహోత్సవం నిర్వహిస్తారు. ఈ వేడుకలను చూసేందుకు తిరుమలకు భారీగా భక్తులు తరలిరానున్నారు. దీంతో భక్తులకు అసౌకర్యం కలగకుండా టీటీడీ ఏర్పాట్లను చేస్తోంది.



# స్కెచ్ వేసిన శిల్పా...మహా జాతకుడుబతికిపోయిండు

- రూ.10 లక్షలు సుపారీ

**టీ మీడియా, ఏప్రిల్ 24 , ప్రొద్దుటూరు :**
కడప జిల్లా ప్రొద్దుటూరు నియోజకవర్గం లింగాపురం గ్రామానికి చెందిన ఈశ్వరరెడ్డి--శిల్పారెడ్డి దంపతులు 15 ఏళ్ల క్రితం వివాహం చేసుకున్నారు. అయితే గత కొంతకాలంగా వీరి మధ్య మనస్పర్థలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రిలో పనిచేస్తున్న నాగ సుధీర్ అనే యువకుడితో శిల్పారెడ్డికి పరిచయం ఏర్పడి, అది క్రమంగా వివాహేతర సంబంధంగా మారింది. సంబంధం మరింత గాఢం కావడంతో భర్త ఈశ్వరరెడ్డిని హత్య చేయాలని ఇద్దరూ కలిసి కుట్ర పన్నారు. ఈ హత్యకు ప్రొద్దుటూరు రాజుపాలెంకు చెందిన స్థానిక నేత భూమిరెడ్డి సూర్య ప్రతాపరెడ్డి అనుచరుడు, రౌడీషీటర్ వినయ్ సహకారం తీసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. ప్లాన్ ప్రకారం, శిల్పారెడ్డి తన వద్ద ఉన్న 14 తులాల బంగారాన్ని ప్రియుడు నాగ సుధీర్‌కు ఇచ్చి, దానిలో కొంత అమ్మి, కొంత కుదవ పెట్టి సుమారు రూ.10 లక్షలు సమకూర్చి సుపారీ ఇచ్చినట్లు సమాచారం. ఆ తరువాత వినయ్ ద్వారా హిందూపురానికి చెందిన కిరాయి ముఠాకు ఈ హత్య బాధ్యత అప్పగించారు. ప్రొద్దుటూరుకు చేరుకున్న ముఠా హత్యకు రెండు విధాలుగా ప్లాన్ సిద్ధం చేసింది. ఒకటి కారుతో ఢీ కొట్టి, కత్తులతో దాడి చేయడం.. అది సాధ్యంకాకపోతే పొలంలో పని చేస్తున్న సమయంలో ఒక్కసారిగా మూకుమ్మడిగా దాడి చేసి హత్య చేయడం. ఈ క్రమంలో ఈశ్వరరెడ్డి బైక్‌పై వెళ్తుండగా కారుతో ఢీకొట్టి హత్యాయత్నం చేశారు. అయితే అప్రమత్తంగా వ్యవహరించిన ఈశ్వరరెడ్డి అక్కడి నుంచి తప్పించుకుని ప్రొద్దుటూరు వన్‌టౌన్ పోలీసులను ఆశ్రయించాడు. దీంతో వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు హత్యాయత్నాన్ని భగ్నం చేశారు. గురువారం మొత్తం 11 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వీరిలో శిల్పారెడ్డి, ఆమె ప్రియుడు నాగ సుధీర్, రౌడీషీటర్ వినయ్‌తో పాటు హిందూపురానికి చెందిన కిరాయి హంతకులు కూడా ఉన్నారు. ప్రస్తుతం వారిని పోలీసులు విచారిస్తున్నారు.

# రోడ్లపైకి ఆర్టీసీ కార్మికులు

- మూడో రోజు ఆర్టీసీ కార్మికుల సమ్మె

**టీ మీడియా,ఏప్రిల్24, నాగర్ కర్నూల్ :**
ఆర్టీసీ కార్మికులంతా తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఉద్యమాల్ని మరింత ఉధృతం చేస్తున్నారు. మనస్థాపంతో తోటి కార్మికుడు ఆత్మహత్యకు పాల్పడడంతో తన ఆత్మ శాంతి కలగాలని ప్రభుత్వం దిగిరావాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జిల్లా కేంద్రంలోని బస్ డిపో నుండి కార్మికులంతా పాదయాత్రగా పూర వీధుల గుండా బస్టాండ్ ముందు మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నేతలు, ఆర్టీసీ కార్మికులు మాట్లాడుతూ ఎంతోకాలంగా తమ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాన్ని చేపడుతున్నామని వారిని పట్టించుకోని ఏ ప్రభుత్వం ముందుకు సాగలేదన్నారు. గొంతెమ్మ కోరికలు ఏమి కూరలేదని ఆర్టీసీ రక్షణ కోసం ఉద్యోగ భద్రత కోసం అహర్నిశలు శ్రమించినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. తమ వెనుక ఏదో శక్తి ఉందని అందుకే సమ్మె చేపడుతున్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ప్రభుత్వం ఇప్పటికైనా సానుకూలంగా స్పందించి డిమాండ్ల సాధనకు ముందుకు రావాలని డిమాండ్ చేశారు. మూడో రోజు కూడా ఆర్టీసీ అద్దె బస్సులు మినహా ఆర్టీసీ బస్సులు ముందుకు కదలకపోవడంతో గ్రామీణ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇదే అదునుగా భావించిన ప్రైవేటు వాహనదారులు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడంతోపాటు అధిక చార్జీలు వసూళ్లకు పాల్పడుతున్నారని సామాన్య ప్రయాణికులు వాపోతున్నారు.



**సమ్మె వల్ల ప్రజలకు ఏమైంది?**
ఆర్టీసీ బస్సులు నిలిచిపోవడంతో గ్రామీణ ప్రాంత ప్రజలు తీవ్ర

# హైదరాబాద్ రియల్ ఎస్టేట్‌లో మద్యం డబ్బు

- ఈడీ సోదాల్లో షాకింగ్ నిజాలు




**టీ మీడియా,ఏప్రిల్24, అమరావతి :** రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో చోటుచేసుకున్న మద్యం కుంభకోణంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఉచ్చు బిగిస్తోంది. మద్యం కేసు నిందితులకు సంబంధించిన వ్యక్తుల ఇళ్లల్లో సోదాలు జరుపుతోంది. హైదరాబాద్, తిరుపతి, విజయవాడలో ఈ సోదాలు కొనసాగుతున్నాయి. సుమారు రూ. 3,500 కోట్ల వరకు ప్రజాధనం పక్కదారి పట్టినట్లు ప్రత్యేక దర్యాప్తు బృందం- సిట్ నిర్ధారించింది. సిట్ నివేదిక ఆధారంగా దర్యాప్తు చేపట్టిన ఈడీ మరికొన్ని కీలక విషయాలను గుర్తించింది. మద్యం కుంభకోణంలోని నిధులను షెల్ కంపెనీల ద్వారా మళ్లించి మనీలాండరింగ్‌కు పాల్పడినట్లు సంచలన విషయాలను బయటపెట్టింది. నిందితులు నెలకు సగటున వంద కోట్ల రూపాయల చొప్పున అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు దర్యాప్తులో వెల్లడైంది.

**రంగంలోకి ఈడీ**

ఈ తరుణంలో మరింత లోతుగా దర్యాప్తు జరిపేందుకు ఈడీ మద్యం కేసులో కీలక నిందితుల ఇళ్లు, కార్యాలయాల్లో మరోసారి సోదాలు చేపట్టింది. అక్రమంగా సంపాదించిన ముడుపులను నిందితులు కేవలం ఏపీకే పరిమితం చేయకుండా దేశవ్యాప్తంగా విస్తరించారు. అక్రమ నగదును వైట్ మనీగా మార్చడానికి హైదరాబాద్‌లోని రియల్ ఎస్టేట్ రంగాన్ని ప్రధాన అడ్డాగా మార్చుకున్నారు. 'ఓల్విక్', 'అరోయో', 'ఈజీలోడ్' వంటి డమ్మీ సంస్థల పేరిట నకిలీ ఇన్వాయిస్‌లు సృష్టించి నిధులను మళ్లించారు. తమిళనాడులోని జువెలరీ సంస్థల ద్వారా నగదును బంగారం రూపంలోకి మార్చి భద్రపరిచినట్లు ఈడీ గుర్తించింది. సిట్ నమోదు చేసిన ఎఫ్?ఐఆర్? ఆధారంగా ఈడీ రంగంలోకి దిగి- మనీలాండరింగ్ కింద గత ఏడాది ఏప్రిల్- మే నెలల్లో కేసు నమోదు చేసింది.

**ఆస్తులు జప్తు**

జులై నెలలో సిట్ ప్రాథమిక ఛార్జిషీటు దాఖలు చేసిన దాని ఆధారంగా దర్యాప్తు వేగవంతం చేసింది. కీలక నిందితులకు ఈడీ నోటీసులు ఇచ్చింది. ఏపీ, తెలంగాణ, ఢిల్లీ సహా ఎనిమిది రాష్ట్రాల్లో గత ఏడాది సెప్టెంబరులో ఈడీ ఏకకాలంలో సోదాలు జరిపి- కీలక పత్రాలు స్వాధీనం చేసుకుంది. ఈ ఏడాది జనవరిలో ఈ కేసులో కీలక నిందితులుగా ఉన్న చెవిరెడ్డి భాస్కరరెడ్డి, రాజ్ కెసిరెడ్డి, విశ్రాంత ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డి, కృష్ణమోహనరెడ్డి, బాలాజీ గోవిందప్ప ఇళ్లల్లో ఈడీ సోదాలు జరిపింది. మార్చి నెలలో రాజ్ కెసిరెడ్డి, వాసుదేవరెడ్డిలకు చెందిన 441 కోట్ల రూపాయల మొత్తాన్ని జప్తు చేసింది. మద్యం కేసులో ఏ-1 రాజ్ కేసిరెడ్డి ఒక్కరికే చెందిన 270 కోట్ల రూపాయల ఆస్తులు జప్తు అయ్యాయి.ఇందులో షాబాద్, జనగామ ప్రాంతాల్లోని ?184 కోట్ల విలువైన భూములు ఉన్నాయి. ఏపీ బెవరేజ్ కార్పొరేషన్ మాజీ ఎండీ డి. వాసుదేవ రెడ్డి, అతని భార్య, బంధువుల పేరిట ఉన్న 95.80 కోట్ల రూపాయల ఆస్తులను అటాచ్ చేశారు. నిధుల వసూళ్లలో కీలక పాత్రధారిగా ఉన్న బూనేటి చాణక్యకు చెందిన వ్యాపార సంస్థల ఆస్తులను కూడా స్వాధీనం చేసుకున్నారు. పారదర్శకమైన ఆన్‌లైన్ ఆర్డర్ వ్యవస్థను కావాలనే రద్దు చేసి, మ్యాన్యువల్ పద్ధతిని ప్రవేశపెట్టడం ద్వారా తమకు అనుకూలమైన బ్రాండ్‌లకే ఆర్డర్లు ఇచ్చారని ఈడీ ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది. తద్వారా లంచాలు అందుకుని ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం చేకూర్చారని అభియోగం మోపింది. ప్రస్తుతం ఈడీ తన దర్యాప్తును హవాలా మార్గాల్లో విదేశాలకు వెళ్లిన సొమ్ముపై కేంద్రీకరించినట్లు తెలుస్తోంది.

## నాదెండ్ల మనోహర్‌ను పరామర్శించిన కేటీఆర్



**టి మీడియా ఏప్రిల్,24,హైదరాబాద్ :** ఇటీవల మరణించిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్ రావు చిత్రపటానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. హైదరాబాద్‌లోని నాదెండ్ల నివాసానికి వెళ్లి ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ ను, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చరు.ఈ సందర్భంగా తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద, ఎమ్మెల్సీ రాజు శంభీపూర్, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్, బీఆర్ఎస్ నాయకులు నాదెండ్ల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించిన వారిలో ఉన్నారు. నాదెండ్ల మనోహర్ గారిని మరియు ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## కోర్టు భవనం పైనుంచి దూకి లాయర్ ఆత్మహత్య..

- బాల్యంలో తండ్రి అకృత్యాలే కారణమని ఆరోపణ



**టి మీడియా ఏప్రిల్24, లక్నో:** ఒక యువ న్యాయవాది కోర్టు భవనం పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బాల్యంలో తండ్రి అకృత్యాలే కారణమని సూసైడ్ నోట్‌లో ఆరోపించాడు. తన మృతదేహాన్ని తండ్రి తాకకూడదని అందులో పేర్కొన్నాడు. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ఈ సంఘటన జరిగింది. 25 ఏళ్ల లాయర్ అయిన ప్రియాన్షు శ్రీవాస్తవ గురువారం కాన్పూర్‌లోని కోర్టు భవనం ఐదో అంతస్తు పైనుంచి కిందకు దూకాడు. తీవ్రంగా గాయపడిన అతడ్ని వెంటనే ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు డాక్టర్లు ప్రకటించారు. ఈ సంఘటన వల్ల ఆ కోర్టు ప్రాంగణంలో భయాందోళనలు, గందరగోళానికి దారి తీసింది.కాగా, ఆత్మహత్యకు ముందు శ్రీవాస్తవ వివరణాత్మక సూసైడ్ నోట్‌ను వాట్సాప్‌లో పోస్ట్ చేశాడు. మితిమీరిన తండ్రి కఠినత్వం, బాధాకరమైన బాల్యం అనుభవాలు, ఇష్టం లేని చదువు వంటివి తన ఆత్మహత్యకు కారణాలని పేర్కొన్నాడు. ఆరేళ్ల వయసులో అనుమతి లేకుండా మామిడి రసం తాగినందుకు తండ్రి తన బట్టలు విప్పి ఇంటి నుండి బలవంతంగా బయటకు గెంటేశాడని ఆరోపించాడు. ఇలాంటి సంఘటనలు తనలో నిరంతర అపరాధభావన, అవమానం, ఆత్మన్యూనతా భావాలు పెంచాయని పేర్కొన్నాడు.మరోవైపు 2025లో ఎల్ఎల్‌బీ పూర్తి చేసినప్పటికీ న్యాయ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించడంలో ఇబ్బందులు, ఆర్థిక ఒత్తిడి, తండ్రి అనారోగ్యం వల్ల తలెత్తిన బాధ్యతలతో సహా, తన జీవిత పోరాటాన్ని సూసైడ్ నోట్‌లో శ్రీవాస్తవ ప్రస్తావించాడు. తనకంటూ సొంత, వృత్తిపరమైన గుర్తింపు లేకపోవడం, తండ్రి కింద పనిచేయడం పట్ల తీవ్ర నిరాశను వ్యక్తం చేశాడు. 'మా నాన్న నా శరీరాన్ని కనీసం తాకకూడదు' అని పేర్కొన్నాడు. తన మరణానంతరం తన తల్లిని వేధించవద్దని, తన చర్యలకు మరెవరినీ నిందించవద్దని అందులో కోరాడు.అయితే శ్రీవాస్తవ ఆత్మహత్యపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తామని పోలీస్ అధికారి తెలిపారు. సూసైడ్ నోట్ అంశాలతో పాటు సీసీటీవీ ఫుటేజ్‌ను కూడా పరిశీలిస్తున్నట్లు చెప్పారు. న్యాయవాది అయిన శ్రీవాస్తవ తండ్రి తీవ్ర దుఃఖంలో ఉన్నట్లు వివరించారు.

## ఆర్టీసీ సమ్మె ఎఫెక్ట్

- కాకతీయ యూనివర్సిటీ పరీక్షలు వాయిదా




**టీ మీడియా,ఏప్రిల్24, హైదరాబాద్ బ్యూరో** కాకతీయ యూనివర్సిటీ పరిధిలో రెండు రోజుల పాటు జరగాల్సిన పరీక్షలు వాయిదా పడ్డాయి. ఆర్టీసీ సమ్మెతో బస్సుల బంద్ దృష్ట్యా ఇవాళ, రేపు జరగాల్సిన అన్ని పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు కేయూ అధికారులు వెల్లడించారు.

## మండలంలో అభివృద్ధి పనుల జోరు

- రూ.70 లక్షలతో రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



**టి మీడియా ఏప్రిల్,24 టేక్మాల్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి పరుగులు పెడుతోందని, అందులో భాగంగానే టేక్మాల్ మండలంలో పెండింగ్‌లో ఉన్న పనులకు మోక్షం లభిస్తోందని స్థానిక నాయకులు పేర్కొన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రత్యేక చొరవతో, వేల్పుగొండ గ్రామ పరిధిలో రహదారి నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన జరిగింది. దశాబ్దాల కల సాకారం వేల్పుగొండ ఎస్సీ కాలనీ నుంచి బొల్లిగుంట తండా వరకు ఉన్న రహదారి గత పదేళ్లుగా అత్యంత అధ్వాన్నంగా ఉంది. దీనివల్ల తండావాసులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజల విన్నపాన్ని మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి ఆర్ అండ్ బి శాఖ ద్వారా 70 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయించారు. ఈ క్రమంలోనే ప్రజాప్రతినిధులు, నాయకులు కలిసి రోడ్డు పనులకు భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు.మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన తండావాసులు.

పూజ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీరుడి దాస్, ఉప సర్పంచ్ సుధాకర్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. వీరితో పాటు కాంగ్రెస్ నాయకులు ప్రేమ్ కుమార్, ఆకుల గంగారం, యోహాన్, మాజీ సర్పంచ్ లు పౌలు, మాన్య నాయక్, నారాయణ, నర్సింలు తండా గ్రామస్తులు పాల్గొన్నారు.

## డిపోలకే పరిమితమైన ప్రగతి చక్రాలు

లేదా మూడు బస్సులు మారితే గానీ ఆఫీస్?కు చేరలేని పరిస్థితి. కానీ ఇప్పుడు అసలు బస్సు దొరకడమే పెద్ద సవాల్?గా మారింది. గ్రేటర్? ఆర్టీసీ 850 బస్సులు నడిపింది. ఇవి సాధారణ రోజుల్లో నడిపే వాటితో పోల్చితే ఇది కేవలం 28 శాతం మాత్రమే. శివారు ప్రాంతాల నుంచి నగరానికి చేరుకోవడం చాలా కష్టంగా మారింది.


**అద్దె బస్సు డ్రైవర్లు ఇంటిముఖం**

కార్మికులు ఉదయం నుంచే డిపోల వద్దకు చేరుకొని బస్సులు బయటికి రాకుండా అడ్డుకున్నారు. ఔట్?సోర్సింగ్?, కాంట్రాక్ట్?, రోజువారీ కార్మికులు బస్సులు తీసే క్రమంలో జేఏసీ నేతలతో వాగ్వాదం జరిగింది. దీంతో కొందరు అద్దె బస్సు డ్రైవర్లు ఎటూ పాలుపోక ఇంటిముఖం పట్టారు.

**తెల్లవారుజామున వచ్చినా ఫలితం లేదు**

కార్యాలయానికి వెళ్లేందుకు రోజూ రెండు బస్సులు మారాలి. 92ఏ బస్సులో అత్తాపూర్? నుంచి రేతిబౌలి అక్కడి నుంచి 216 లేదా 217లో బయోడైవర్సిటీ బస్టాప్‌కు చేరుకొని అక్కడి నుంచి నడిచి వెళ్లాలి. ఈ రెండు బస్సులు లేకపోతే 300ఎల్?/126 బస్సులో వెళితే రెండు బస్సులు మారే బాధ తప్పుతుంది. గురువారం ఒక్క బస్సు కూడా దొరక్కపోవడంతో వ్యక్తిగత వాహనంలో ఆఫీస్?కి చేరుకుంటున్నారు.

## బొడ్మట్ పల్లిలో సీసీ రోడ్డు పనుల ప్రారంభం



**టీ మీడియా, ఏప్రిల్ 24,టేక్మాల్ :** టెక్మాల్ మండలం బొడ్మట్ పల్లి గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు, గ్రామంలో 5 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న నూతన సీసీ రోడ్డు పనులను రాష్ట్ర సర్పంచుల ఫోరం కార్యదర్శి తలారి అవినాష్ కుమార్ శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి సహకారంతో నియోజకవర్గంలోని గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం నాణ్యమైన రోడ్లను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఉప్పు శంకరప్ప, పంచాయతీ కార్యదర్శి మౌనిక, నాయకులు నాగ భూషణం, రవిశంకర్, నర్సింలు, విఠల్ పాల్గొన్నారు. అలాగే యూత్ కాంగ్రెస్ నాయకులు మహేష్ రెడ్డి, ఈశ్వరప్ప మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## పుట్టినరోజు వేడుకల్లో భాగంగా వృద్ధులకు పండ్ల పంపిణీ



**టీ మీడియా, ఏప్రిల్ 24 టేక్మాల్:**మండలంలోని ధనుర గ్రామంలో సేవా దృక్పథంతో కూడిన పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. గ్రామానికి చెందిన రాజా యూత్ అధ్యక్షులు రాజు కుమార్తె శ్రీనిధి జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం గ్రామంలోని వృద్ధులకు పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.శ్రీనిధి పుట్టినరోజు సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులు, రాజా యూత్ సభ్యులు కలిసి గ్రామంలోని పలువురు వృద్ధులకు పండ్లు, బిస్కెట్లు , చల్లని పానీయాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వృద్ధులు చిన్నారి శ్రీనిధికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని దీవించారు.ఈ కార్యక్రమంలో రాజా యూత్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. చిన్నారి పుట్టినరోజున ఇలాంటి సేవా కార్యక్రమం నిర్వహించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## రాష్ట్రంలో పలుచోట్ల డీజిల్ కొరత




- గోదావరి జిల్లాల్లో నిలిచిపోతున్న వరికోతలు

**టి మీడియా ఏప్రిల్24, గోదావరి జిల్లా :** రాష్ట్రంలో ఇంధన కొరత సెగలు పుట్టిస్తోంది. ఉమ్మడి గోదావరి జిల్లాల్లో డీజిల్ కొరత వ్యవసాయ రంగాన్ని దెబ్బతీస్తోంది. రబీ కోతలు ముమ్మరంగా సాగుతున్న తరుణంలో డీజిల్ దొరక్క వరికోత యంత్రాలకు ఆటంకం కలుగుతోంది. అటు ఆక్వా రైతులు, ఇటు వాహనదారులు చమురు కోసం వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. 10 ఎకరాల వరి కోయాలంటే యంత్రం కనీసం 10 నుంచి 15 గంటలు పనిచేయాల్సి ఉంటుంది. దీనికోసం రోజుకు 100 నుంచి 160 లీటర్ల డీజిల్ అవసరం. కానీ గ్రామీణ ప్రాంతాల్లోని బంకుల్లో స్టాక్ లేకపోవడంతో యంత్రాలు షెడ్లకే పరిమితమయ్యాయి. ఉన్నచోట కూడా ఒక్కొక్కరికి 50 లీటర్లకు మించి ఇవ్వడం లేదు.పెట్రోల్, డీజిల్ కొరత ప్రభావం ఆక్వా రంగాన్నీ వేధిస్తోంది. ఎక్కడికక్కడ పెట్రోల్ బంకులు మూతపడుతుండటంతో దాని ప్రభావం ఆక్వా రైతులపై పడింది. వేసవికాలం కరెంట్ వినియోగం పెరగడంతో గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ కోతలు పెరిగాయి. ఒకవైపు కరెంటు కోత, మరోవైపు డీజిల్ కొరత వల్ల చెరువులో ఆక్సిజన్ స్థాయి పెంచేందుకు వినియోగించే ఏరియేటర్లు మూలనపెట్టినట్లు రైతులు తెలిపారు.గతంలో ఒక్కో బంకుకు పూర్తి ట్యాంకర్‌ను నింపే ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ , ఇప్పుడు 4 వేల లీటర్ల ట్యాంకర్‌ను నాలుగు బంకులకు సర్దుబాటు చేస్తోంది. గతంలో వారం రోజుల క్రెడిట్ సౌకర్యం ఉండేది. ఇప్పుడు కేవలం నగదు చెల్లిస్తేనే సరఫరా చేస్తున్నారు. దీనివల్ల ఆర్థిక భారంతో బంకుల యజమానులు వెనకడుగు వేస్తున్నారు. భీమవరం పరిసరాల్లోనే దాదాపు 300 బంకులు ఉండగా, మెజారిటీ కేంద్రాల్లో డీజిల్ కొరత నెలకొంది. ఈ పరిస్థితులను వివరించేందుకు పెట్రోల్ బంకు యజమానులు విజయవాడలోని సివిల్ సప్లయిస్ రాష్ట్ర కార్యాలయానికి వచ్చి అధికారులతో సమావేశం అయ్యారు.

**పెట్రోల్, డీజిల్ లేక వాహనదారులు అవస్థలు**

ఎన్టీఆర్ జిల్లాలోని నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో బంకుల్లో పెట్రోల్, డీజిల్ లేక వాహనదారులు అవస్థలు పడుతున్నారు. జేపీ, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ బంకుల్లో డీజిల్ అందుబాటులో లేకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో వల్లభి, కోదాడ, మధిర తదితర ప్రాంతాలకు వెళ్లి వాహనదారులు డీజిల్ వాహనాలకు పోయిస్తున్నారు.తమిళనాడు, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల అనంతరం డీజిల్ ధరలు భారీగా పెరుగుతాయనే వదంతులతో ఒక్కసారిగా డీజిల్ కోసం జనం పరుగులు పెడుతున్నారు. బంకుల్లో డీజిల్ లేకపోటం వల్ల వాహనాలు నిలిచిపోతున్నాయి. దీనివల్ల ప్రయాణాలకు ఇబ్బందులు పడుతున్నారు. ఇతర పనులకు ఆటంకం కలుగుతోంది. కొంత మంది బంకు యజమానులు డీజిల్ ఉంచుకుని లేదని చెప్పి బ్లాక్ చేస్తున్నారని జనం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బంకుల్లో కేవలం పెట్రోల్ మాత్రమే విక్రయాలు చేస్తున్నారు.

**పెట్రోల్ కోసం బారులు**

కర్నూలు జిల్లాలోనూ పెట్రోల్, డీజిల్ దొరకక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నగరంలోని చాలా పెట్రోల్ బంకుల్లో నో- స్టాక్ బోర్డులు దర్శనం ఇస్తున్నాయి. స్టాక్ ఉన్న బంకుల వద్ద పెట్రోల్ కోసం వందల సంఖ్యలో వాహనదారులు బారులు తీరారు. ఉదయం నుంచి పెట్రోల్ కోసం ఎన్నో బంకులు చుట్టూ తిరుగామని అయినా పెట్రోల్ దొరకడం లేదని వాహనదారులు వాపోతున్నారు. డీజిల్ ఎక్కడా దొరకడం లేదని పరిస్థితిని వెంటనే చక్కదిద్దాలని అధికారులను వాహనదారులు కోరుతున్నారు.

## ఉద్రిక్తతల మధ్య శంకర్‌గౌడ్ అంత్యక్రియలు

### నివాళులర్పించిన కేంద్రమంత్రి బండి సంజయ్

**టీ మీడియా,ఏప్రిల్24, హైదరాబాద్ బ్యూరో :** ఆర్టీసీ కార్మికుల సమ్మె నేపథ్యంలో బలవన్మరణానికి పాల్పడిన డ్రైవర్ శంకర్ గౌడ్ అంత్యక్రియలు తీవ్ర ఉద్రిక్తతల మధ్య జరుగుతున్నాయి. తొలుత మృతదేహాన్ని నర్సంపేట డిపోకు తరలించేందుకు కార్మికులు, ఆయన కుటుంబ సభ్యులు యత్నించడం ఉద్రిక్తతలకు దారితీసింది. పోలీసులు, కార్మికులు, పార్టీల కర్యకర్తలకు మధ్య తోపులాట చోటుచేసుంది. వీరికి విపక్షాలు, ప్రజాసంఘాలు మద్దతు తెలపగా కేంద్రమంత్రి బండి సంజయ్ పోలీసుల తీరుకు నిరసనగా ఆందోళన చేపట్టారు. చివరకు కుటుంబసభ్యులు, ఆర్టీసీ జేఏసీ నేతలతో పోలీసుల మంతనాలు కొలిక్కి రావడంతో అంత్యక్రియలు పూర్తిచేశారు.వరంగల్ జిల్లా నర్సంపేట బస్టాండ్‌లో ఆత్మహత్యకు యత్నించి ప్రాణాలు కోల్పోయిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతదేహాన్ని హైదరాబాద్ నుంచి నర్సంపేట మండలం ముత్తోజిపేటలోని ఆయన కుమార్తె ఇంటికి తరలించారు. అక్కడకు చేరుకున్న ఆర్టీసీ కార్మికులు, విపక్ష నేతలు, శంకర్ గౌడ్ కుటుంబ సభ్యులు మృతదేహన్ని నర్సంపేట డిపోకు తరలించి, నివాళులర్పించేందుకు అనుమతించాలని పోలీసులను కోరారు. దీనికి వారు నిరాకరించగా నర్సంపేట-మల్లంపల్లి రహదారిపై బైఠాయించి ఆందోళన చేశారు. డిపో వద్దకు తీసుకెళ్లకుండా ఎందుకు అడ్డుకుంటున్నారని కార్మికులు ప్రశ్నించారు. ఈ దశలో పోలీసులు, బీఆర్ఎస్? కార్యకర్తలు, కార్మికులకు మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. శంకర్ గౌడ్ మృతదేహానికి నివాళులు అర్పించి, ఆందోళనకు సంఘీభావం తెలిపిన బీఆర్ఎస్? నేతలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కార్యకర్తలు, కార్మికులు వారికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.మధ్యాహ్నం ముత్తోజిపేటకు చేరుకున్న కేంద్రమంత్రి బండి సంజయ్ శంకర్ గౌడ్ మృతదేహానికి నివాళులు అర్పించారు. నర్సంపేట డిపోకు తీసుకెళితేనే శంకర్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరుతుందని కార్మికులు, కుటుంబ సభ్యులు చెబుతుంటే పోలీసుల అభ్యంతరం ఏంటని బండి సంజయ్ ప్రశ్నించారు. భౌతిక కాయాన్ని తరలించేదాకా కదిలేది లేదని భీష్మించారు. ఈ క్రమంలో సంజయ్‌కు ప్రభుత్వ ఆదేశాలను పోలీస్ కమిషనర్ వివరించారు. శంకర్ గౌడ్ కుటుంబ సభ్యులు, ఆర్టీసీ కార్మికుల విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకోవాలని సంజయ్ కోరారు. ఈ క్రమంలో శంకర్ గౌడ్ మృతదేహాన్ని తరలించేందుకు కార్మికులు అంబులెన్స్ రప్పించి సిద్దంగా ఉంచుకున్నారు. తీవ్ర ఉద్రిక్త అనంతరం శంకర్ గౌడ్ కుటుంబసభ్యులు, జేఏసీ నేతలతో పోలీసులు జరిపిన మంతనాలు కొలిక్కి వచ్చాయి. అంత్యక్రియలు చేసేందుకు కుటుంబసభ్యులు అంగీకరించారు. అనంతరం అంతిమయాత్రగా తీసుకెళ్లి చివరి కార్యక్రమాలు పూర్తిచేశారు.

**సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి**

నర్సంపేట డిపో ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ బలవన్మరణం పట్ల సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శంకర్ గౌడ్ కుటుంబానికి అండగా ఉంటామని, ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. శంకర్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ధైర్యం, మనోబలం కలగాలని ప్రార్థించారు. క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయం ఆ కుటుంబాన్ని దు:ఖసాగరంలో ముంచిందని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆర్టీసీ కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరుపుతుందని, వారి సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నాలు చేస్తుందని గుర్తు చేశారు.

మాకు సొంత ఇల్లు లేక మృతదేహాన్ని మా బిడ్డ ఇంటికి తీసుకువచ్చాం. మాకు ఇల్లు లేదు జాగా ఏదీ లేదు. కొన్నేళ్ల నుంచి కిరాయిలకు ఉంటున్నాం. రోజు ఉద్యోగానికి వెళ్లి వచ్చేవారు. ఇల్లు కట్టుకుందామంటే డబ్బులు వస్తాయన్నాడు. కార్మికుల కోసం పోరాడి ప్రాణాలు తీసుకున్నాడు. ఆసుపత్రికి పొన్నం ప్రభాకర్, జేఏసీ నేతలు, డాక్టర్లు అందరూ వచ్చారు. కానీ ప్రాణాలు మాత్రం నిలువలేదు" -శంకర్‌గౌడ్ భార్య

**క్షణికావేశంలో నిర్ణయాలు వద్దు**

శంకర్ గౌడ్ మృతి తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. శంకర్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఆర్టీసీ కార్మికులు ఆందోళన చెందవద్దని క్షణికావేశంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్చలు జరుపుతుందని గుర్తుచేశారు.

"మా నాన్న ఇలా చేస్తాడని అనుకోలేదు. మాకు తెలిసినవారు ఫోన్ చేసి మీ నాన్న పెట్రోల్ పోసుకుని నిప్పు అంటించుకున్నాడని చెప్తే వెళ్లి చూశాం. మమ్మల్నీ చిన్నప్పటీ నుంచి గారాబంతో పెంచారు. ఆయన జీవితంలో చాలా కష్టపడుతూ జీవితాన్ని నెట్టుకొచ్చారు. ఇప్పటి వరకు మాకు సొంత ఇల్లు కూడా లేదు. 40 వేల మంది ఆర్టీసీ కార్మికుల కోసం మా నాన్న ప్రాణత్యాగం చేశారు. మాకు ప్రభుత్వమే న్యాయం చేయాలి. " -శంకర్‌గౌడ్ కుమార్తె

## మంత్రులతో ఆర్టీసీ జేఏసీ నేతల భేటీ




భద్రత లభించే అవకాశం ఉంది.మొత్తం మీద, ఈ చర్చలు ఆర్టీసీ ఉద్యోగుల భవిష్యత్తుపై సానుకూల సంకేతాలను ఇస్తున్నాయి. ఉద్యోగ భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రుల బృందం హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే, ఈ నిర్ణయాలు అధికారికంగా అమలులోకి వచ్చే వరకు ఉద్యోగ సంఘాలు అప్రమత్తంగా ఉండాలని భావిస్తున్నాయి. త్వరలోనే ఈ అంశాలపై స్పష్టమైన ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ఇదిలా ఉంటే.. మూడు రోజులుగా ఆర్టీసీ కార్మికులు సమ్మెలో పాల్గొన్న విషయం తెలిసిందే. గత మూడు రోజుల నుంచి రాష్ట్రవ్యాప్తంగా బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. ఈ చర్చలు సఫలమైతే సమ్మె విరమణ దిశగా అడుగులు పడుతాయెమో చూడాలి.



## వాలీబాల్ మొదటి బహుమతి

- అందుకున్న బాలికల జట్టు

**టీ మీడియా ,ఏప్రిల్ 24 ,ఆత్మకూర్:**మహబూబ్నగర్ పట్టణంలో జరిగిన పార్లమెంట్ స్థాయి ప్రధానమంత్రి కేల్ సంసద్ మహోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ వాలీబాల్ పోటీల్లో ఆత్మకూరు పట్టణానికి చెందిన బాలికల వాలీబాల్ జట్టు విజేతగా నిలిచింది.రాష్ట్ర స్థాయిలో జరిగే పీఎం ఖేల్ సంసద్ వాలీబాల్ పోటీల్లో మహబూబ్నగర్ స్థానం నుండి ఈ జట్టు పాల్గొని మొదటి బహుమతి పొందింది. పాలమూరు పార్లమెంట్ స్థాయిలో వాలీబాల్ ఆత్మకూరు కు చెందిన మహిళా జట్టు విజయం సాధించిన సందర్భంగా గవర్నర్ చేతుల మీదుగా ప్రైజ్ మనీ అందుకోవడం జరిగింది.



## పన్ను వసూళ్లు వాయిస్ కాల్ కార్యక్రమం

**టీ మీడియా ,ఏప్రిల్ 24 ,ఆత్మకూర్:**వనపర్తి జిల్లా ఆత్మకూర్ మున్సిపాలిటీ పరిధిలో ఆస్తి పన్ను బకాయిల వసూళ్లను వేగవంతం చేయడానికి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో బల్క్ వాయిస్ కాల్స్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు మున్సిపల్ కమిషనర్ చికినే శశిధర్ తెలిపారు.మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పన్ను చెల్లింపుదారులకు వారి మొబైల్ నంబర్లకు ఆటోమేటెడ్ వాయిస్ కాల్స్ ద్వారా పన్ను బకాయిల వివరాలు తెలియజేస్తూ, తక్షణమే చెల్లించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విధానం ద్వారా ప్రతి ఇంటికి, వ్యాపార సంస్థలకు చేరువ కావడం సులభమవుతుందని అధికారులు పేర్కొన్నారు.అదేవిధంగా, ఏప్రిల్ నెలలో ఆస్తి పన్ను చెల్లించే వారికి 5% ఎర్లీ బర్డ్ రాయితీ కల్పిస్తున్నామని కమిషనర్ తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకొని తక్కువ మొత్తంతో పన్నులు చెల్లించాలని కోరారు.ప్రస్తుతం మున్సిపాలిటీ అభివృద్ధి కార్యక్రమాలు, శానిటేషన్, వీధి దీపాలు, తాగునీటి సరఫరా వంటి సేవల నిర్వహణకు పన్ను వసూళ్లు అత్యంత ముఖ్యమని కమిషనర్ అన్నారు. కాబట్టి, పన్ను బకాయిలు ఉన్న వారు ఎటువంటి ఆలస్యం చేయకుండా వెంటనే చెల్లించాలని కోరారు.పన్ను చెల్లింపులు మున్సిపల్ కార్యాలయంలో లేదా ఆన్‌లైన్ ద్వారా సులభంగా చేయవచ్చని, బకాయిలు కొనసాగితే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమానికి ప్రజలందరూ సహకరించి మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.